● రామచంద్రమౌళి

# మాయ

ఆవరణ నిండా మైక్రోస్కోప్‌లో కనబడే క్రిముల్లా ఉన్నారు జనం.

వాతావరణం దొంగతనం జరుగుతున్న ఇంటిలోలా నిశ్శబ్దంగా ఉంది.

ఎదురుగా పూల పందిరిలా వేదిక.

"ప్రముఖ సినిమా తార – రచయిత్రి మాయకు సన్మానం" వంకీలు తిరిగిన ట్యూబ్‌లైట్లతో రాసిన అక్షరాలు బంధించబడ్డ మెరుపు తీగల్లా ఉన్నాయి.

సినిమా తార మాయను చూచిం తర్వాత 'అబ్బా – ఆడదంటే ఇదిరా' అని అనుకోని వాడెవడైనా ఉంటే వాడసలు మగవాడు కాడని సర్టిఫికేటివ్వొచ్చు.

ఆమెను చూచి అసూయపడని ఆడదెవరైనా ఉంటే ఆమెలో ఆడ లక్షణాలు పూర్తిగా లేవన్నమాటే.

పశువులను కూడా కవ్వించగలిగే మాయ రచయిత్రి కావడం – ఆమె అఖిలాంధ్ర పాఠక లోకాన్ని ఉర్రూతలూగించడం ప్రపంచ వింతగా కనిపించింది ప్రతివారికీ.

మొన్న మొన్ననే మాయ రాసిన— 'మనిషీ నీ వెవరు' అన్న కథల సంపుటికి సాహిత్య అకాడమీ అవార్డొచ్చింది.

ఐతే అవార్డు పొందడం మాయ గొప్పతనమని అనుకోలేదెవరూ. ఆమెకా బహుమతి నియ్యలేని సాహిత్య అకాడమీ ఎందుకూ అనుకున్నారు.

అవార్డు పొందిన – లేక యియ్యబడ్డ సందర్భంగా సన్మానం.

రచయిత్రి మాయ... సినిమా తార మాయ ... రచయిత్రి .... తార — మాయ పాలరాతి బొమ్మలాంటి మాయ . కవ్వించే కనులున్న మాయ.

జనంలో వెర్రి ....మాయను చూడాలి మాయను చూడాలి ....చూడాలి... చూడాలి చూడాలి.... తహతహ...తపన – పిచ్చి.. పిచ్చి ..

వేదికమీద సన్మాన సంఘం సెక్రటరీ స్వాగతవచనాలు పూర్తయినాయి.

మాయ–పూల తీగలాంటి మాయ వయ్యారంగా వేదికమీదకు నడిచింది. మిగతా చిల్లరపటాలం కూడా కదిలింది ఆమె వెనుక రాజు వెంట సైనికుల్లా.

ఉపన్యాసం మొదలైంది.... ఎవరో మగమనిషి మాట్లాడుతున్నాడు.

ఉపన్యాసా న్నెవరూ వినడంలేదు- అందరూ ఆమె అం దా న్ని చూపుల్తో త్రాగుతున్నారు.

పావుగం టైంది.

మాట్లాడే వ క్తకు ఒళ్ళు తెలియడం లేదు. మాయ గురించి పొ గ డు తూ నే ఉన్నాడు" ... అసలు మాయగారు కళ లన్నీ మూ ర్తీభవించిన విశిష్టమూ ర్తి. ఆమె నటన అపూర్వం .. అంతకంటే ఆమె రచనలు ఇంకా అద్భుతం.... ఆ శై లీ...భావస్ఫూ ర్తీ – ఆ పదవై చిత్రి అసలామె రచనలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయి.... అలాంటి ఓ అతీతమైన రచయిత్రీ–నటీ మన తె లు గు దే శ ంలో ఉండడం మనందరికీ గర్వకారణం..."

చప్పట్లు.... ఆకాశం బ్రద్దలయ్యే చప్పట్లు వ క్త కూర్చున్నాడు.

అన్నీ పూలదండలె. ఏవేవో సంఘాలు సగర్వంగా ఆమెకు మాలలేస్తున్నాయి.

మాయ లేచిగంభీరంగా మైకుముందర కొచ్చింది.

"నాకు ఎక్కువగా మాట్లాడటం రాదు పనిచేయటం మాత్రమే వచ్చు. వట్టిమాటలు కట్టిపెట్టి . అది నా సిద్ధాంతం నాకు సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలియ బరచుకుంటున్నాను. శలవు"

చప్పట్లు...వడగళ్ళవాన పడుతున్నట్లు చప్పట్లు.

"అబ్బా .. ఎంతబాగా చె ప్పిం ది ఒక్క ముక్కలో".

"ఓహ్ ఎంతబాగా రాస్తుందని.... రియల్లీ ఆమె ఒక్క రచన ఓ మాస్టర్ పీస్..."

"మాయ నిజంగా తెలుగు దేశం రొమ్ములుబ్బించుకోదగ్గ రచయిత్రి"

అన్నీ పొగ డలే.... ఆమె రచనల గురించి అన్నీ ప్రశంసలే... అందరూ మెచ్చుకునేవారే.

ఎమ్మేపాసై మాయ దగ్గర నూరు రూపాయలకుపి.ఏగా పనిచేస్తున్న రాఘవ ముందు వ రు స లో కూర్చుని నవ్వు కున్నాడు" మాయకు తనురాస్తున్న రచనలు ఇంత కళాత్మకంగా ఉన్నాయా అని.

"మాయ"

# మీకు తెలుసా ?

ప్రపంచంలోని 25 నగరాలలో మన దేశంలోనే మూడు ఉన్నాయి. జనాభాను బట్టి కలకత్తాకు ఏడవ స్థానం. బొంబాయికి 12 వ స్థానం, ఢిల్లీకి 21 వ స్థానం లభిస్తాయి. మన దేశంలో పది లక్ష లకు పైబడ్డ జనాభా గల న గ రా లు 8 ఉన్నాయి.

1. కలకత్తా — 70 లక్షలు
2. బొంబాయి — 59 "
3. ఢిల్లీ — 36 లక్షలు
4. మద్రాసు — 24 "
5. హైదరాబాద్ — 18 "
6. బెంగుళూరు — 16 "
7. అహ్మదాబాద్ — 15 "
8. కాన్పూరు — 12 "

సేకరణ :

కొ త్త శివరామకృష్ణప్రసాద్